# గులాబి గుప్పుమంది




"నర్సింహాన్ని గురించి నేను మీకు చెప్పా లనుకోవటం, మీరుకూడ అదే అడగటం చాలా చిత్రంగా ఉంది సుమండీ" - అసలు ఇలా జరగ టం వుందె మహా అరుదు" "శేషావతారం సిగ రెట్ నోట్లో పెట్టుకుని అగ్గిపుల్ల తీసి వెలిగించాడు భుప్‌మని వెలిగి వెంటనే ఆరిపోయింది కాలం తిరిగిన వయసుపిల్లలా!

మూర్తికి సిగరెట్ తాగే అలవాటంటే ఎంత అసహ్యమో ఇతరుల్ని ఆటంకపరిచే అధిక స్వాతంత్ర్యం అన్నా అంతే అసహ్యం. గాలితో పోటీపడలేక శేషావతారం సిగరెట్, అగ్గిపెట్టె జేబులో దోపుకున్నాడు. చలిగాలి కన్నెపడుచు పైట చెంగులా రివ్వున వీస్తూ "బ్రహ్మచారులం" అని విర్రవీగుతున్న పెద్ద పెద్ద సర్వీచెట్లను ఊపేస్తోంది. సముద్రపు హోరులా, సంఘర్షణాసారంలా శబ్దం లయలేకుండా విన్పిస్తోంది. చోద్యాన్ని చూస్తూ నవ్వే చందమామను అలాంటివి చూడొచ్చా" అంటూ మంచుముక్కల్లాటి మబ్బుతునకలు నేనంటే నేనంటూ చంద్రుణ్ని చుట్టేసి కరిగి జారి పోతున్నాయి. వెన్నెల చల్లగా చక్కగా అంద మైన ప్రేయసిలా ఉంది, ఓచెట్టుప్రక్క బండమీద కూర్చున్నాడు. శేషావతారం మూర్తినికూడా కూర్చోమని సైగచేస్తూ. మూర్తి బండమీద రుమా లేసుకుని కూర్చున్నాడు.

"చూడండి మూర్తిగారూ! నర్సింహం గురించి నేనూ మీలాగే మొన్నటివరకూ అంతే! అసలు, అసలువిషయం తెలిసేవరకూ అంతె ఎవరైనా తర్వాత మామూలే...

మూర్తికి విసుగ్గాఉన్నా వినాలనే కుతూహలం చావలేదు. - "నర్సింహానిది నెల్లూరుజిల్లా. అతనికి పెళ్ళయి మూడేళ్ళయిందిలెండి భార్య "సుహాసిని" అని రేడియోలో పాటలూ అవీ పాడుతుంది. అందంలో అప్సరసే!"

ఒక్కక్షణం చెప్పటం ఆపి మూర్తిమొహంలో భావాలకోసం వెతికాడు - "ఒకరంటే ఒకరికి పడలేదంటే వింతేంలేదంటారు అందరూ, కారణం ఆయన ఇంజనీరవటంవల్ల నెలకోవారం అయినా ఇంటిపట్టున ఉంటానికి వీలుచిక్కేదికాదుట. ఉన్న వాటైనరోజులూ ఆవిడ ప్రోగ్రామ్సుకని మద్రాసు వెళ్ళేదట మొదట్లో ఊరుకున్నా, ఓ రోజున అడగే డట.

"నేనున్న నాల్రోజులైనా ఇంట్లో ఉండ్రాదూ!" అని - ఆవిడప్పుడు ఊరుకుని - ఈ మాటే మరో సారి అడిగితే - "ఏం - ఎందుకుండాలి! నేనున్న ప్పుడు మీరుంటున్నారా? అయినా ఉన్నప్పుడు మీతో ఉండక ఇంకెవరితో ఉంటున్నానూ". అని. పాపం ఆయన చిన్నబుచ్చు కున్నాడట. ఆవిడే ఓ సారి అన్నదట." మనం కలిసి సంసారం చెయ్యటం ఇక వీలుపడదూ, కావాలంటే ఒకళ్ళ దగ్గరకు మరొకళ్ళు వచ్చి చూసిపోతూండొచ్చు "అని ఆయన కిలాగే అని విట్టూర్చాడట. అప్పట్నుంచి ఆ కథ అలానే జరుగుతోంది."

..."ఆవిడ గురించి అందరూ రకరకాలుగా అనుకుంటారుగాని ఆవిడ నిప్పులాటి దండోయ్!"

కళ్ళింత చేసుకుని చెప్పున్నాడు శేషావతారం.

మూర్తి అనుమానం బయటికి కక్కేశాడు. "మీరు "ట" ఉపయోగిస్తున్నారు. మరి ఇవన్నీ మీకెలా తెల్సు?" అని. "ఓ అదా! చెప్పొద్దూ! మా ఇద్దరి సంసారాలూ సైడ్‌బైసైడ్ కాంపౌండ్సులోనే లెండి." ఆవిడ అందం ఆయన కాళ్ళకు బంధం అనుకున్నాడు మూర్తి.

టైం తొమ్మిది అయింది. అందమైన ప్రకృతిలో పండు వెన్నెల పసుపులా పరుచుకొంది. చెట్ల నీడలు కొండచిలువల్లా నేలమీద ప్రాకుతూ జాబిలిని రబోసు కున్న రాక్షసుల్లా నాట్యం చేస్తున్నాయి.

"ఇక వెళ్దాం"- మూర్తి నడక సాగించాడు. కొంత దూరంవరకూ నడుస్తూనే చెప్తున్నాడు శేషావతారం.

"నర్సింహంకూడా మనిషే కదండీ! ఏ ఇష్టం అని ఆయన ఆర్నెల్లనుంచి ఈ ప్రాంతంలోనే ఉంటున్నాడు. అడివి కొట్టించి రోడ్లు వేయించే పనిమీద గవర్నమెంటుద్వారా మేం ఇద్దరం ఇక్క డికి వచ్చాం. ఆ తర్వాత మీరూ వచ్చారు. ట్రావెలర్స్ బంగళా దగ్గరకొచ్చింది.

"నే మళ్ళీ వస్తా. మీరెళ్ళండి" అని మూర్తి ఒక చోట పచ్చికపై కూర్చున్నాడు. అవతారం వెళ్ళిపోయాడు.

మూర్తికి నర్సింహం కథ జాలి కలిగించింది తను కూడా రేడియోలో సుహాసిని పాటలు విన్నాడు. ముఖ్యంగా ఆవిడ పాటల్లో "గులాబి గుబ్బు గుమ్మెందలెందుకు-జారే తేనెలు జూరేటందుకు" అనే పాట చాలా బావుంటుంది. ఆ పాటంటే తనకు

ఎంతో ఇష్టం. ఆ కంఠంలో జీర పాటల్లో మధుర మైన అనుభూతిని, ఆనందాన్ని ఒలికించేది మూర్తి హృదయం అంతా కెలికినట్టైంది. సుభా షిణి తలపులలో, సుభాషిణి తన ఆరాధ్య దేవత. ఆమె ఆరాధనలోనే ఎంతో హాయి ఆనందం అనుభ వించే వాడు తను. అందుక్కారణం ఆవిడ తనను దగ్గరకు చేరనీయక పోవటమేకావచ్చు. చిన్న గానాజాగ్గా నవలల్లో నాయికను రచయితలు వర్ణిం చినట్టు ఉండేది. మెరిసే ఆ కళ్ళల్లో తనేదో వెతు క్కునే వాడు. రోజ్ కలర్ చీర అదే కలర్ బ్లౌజ్. పండిన ఆకులాటి ఆమె శరీర వర్ణానికి అందాన్నిచ్చేది. తన జీవితంలో ఎన్నెన్నో కమ్మని కలలు సృష్టించి అవి కరగి పోయే లోపలే తనూ మాయమైంది. తనను పూర్తిగా మర్చిపోయి ఉంటుంది. ఆమెను నలుగురూ నాలుగు మాటలు అంటూంటే తను సహించలేకపోయాడు. అవన్ని నిజమని తేలాక చేసేదేమీ కన్పించలేదు. బాధగా కళ్ళు మూసుకున్నాడు మూర్తి. చలిగాలి బాగా వీస్తోంది. అక్కణ్నుంచి లేచి బంగళావైపు నడి చాడు. వర్లాంగు దూరంలో పనివాళ్ళ పాకలు

చిత్రకారుడి కళాఖండంలో బూడిదరంగు వెండిని పులుముకున్న బండరాళ్ళలా మెరుస్తున్నాయి. ఓ తెల్లటి ఆకారం పొదల్లోంచి బయటికొచ్చింది.

'అవతారానికి అర్ధరాత్రిపూట ఇక్కడేంపని?" అనుకుని తలుపు తెరుచుకొని లోపలికెళ్ళి గడియ వేసుకుని మంచంమీద వ్రాలాడు మూర్తి.

* * *

ఉదయం ఎనిమిది గంటలకుగాని నిద్ర మెలుకువరాలేదు మూర్తికి. ప్రక్కమీంచి లేచి కాలకృత్యాలు తీర్చుకొని నౌకరు గురవయ్య తెచ్చిన టిఫినూ, కాఫీ తీసుకుని ఆఫీసువరకూ బయల్దేరాడు రెండు మూడు రోజుల్దాకా ఏమీ పనిలేకపోవటం కొంచెం విసుగ్గా వుంది మూర్తికి. దారిలో అవతారం కలిశాడు.

"ఈవిషయం తెల్సా మూర్తిగారూ!"

"ఏ విషయం మీరనేది"

"అరే! సుహాసినిగారు ఈఉదయం ఇక్కడికి వచ్చారు"

సుహాసిని అంటె...ఓ నర్సింహంగారి వైఫ్ కదూ"

"అప్పుడే మర్చిపోతున్నారే! ఆవిడను ఓసారి చూస్తే మర్చిపోరులెండి. మూర్తి అవతారం మొహంలోకి చూసి తలదించుకున్నాడు. పోస్టుమన్ కన్పించి రెండు కవర్లిచ్చాడు మూర్తికి. ఇదరూ నర్సింహం గెస్టుహౌస్‌కి వచ్చారు. కాని అక్కడ వాళ్ళిద్దరూ లేరు. ఓ అరగంటలో వస్తారని ఉండమని చెప్పాడు నౌకరు.

కొద్దిసేపటికి గేటుముందు కారు ఆగింది అందులోంచి ముందు నర్సింహం తర్వాత సుహాసిని దిగారు. మూర్తికి కళ్ళుతిరిగినట్లైంది. తెలీకుండానె "సుభాషిణీ" అన్నాడు ఆత్రంగా. "అహ! సుహాసినీ అండీ! మర్చిపోయారనుకుంటా" - గుర్తుచేస్తున్నాడు అవతారం - "ఓ! సారీ! సుహాసిని"- అని సర్దుకున్నాడు మూర్తి. రోజ్‌కలర్ సారీ, అదే కలర్ బ్లౌజ్ - 'సుభాషిణీ' - అనుకున్నాడు మూర్తి మనసులో. ఒకరికొకర్ని పరిచయం చేశాడు నర్సింహం.

'నమస్కారం' అంది సుహాసిని. తిరిగి 'నమస్కారం' అన్నారు ఇద్దరూ. నౌకరు కాఫీ ట్రే తెచ్చి పెట్టాడు. కాఫీలు కలిపి అందరికీ అందించేటప్పుడు సుహాసిని చేతులు వణకటం గమనించకపోలేదు మూర్తి. అప్పుడప్పుడు తనను ఓరగా చూడటానికొక్కడా ప్రయత్నించింది. కాఫీలయ్యాక "నేను వస్తానండీ! తల నొప్పి అధికంగా ఉంద ని శలవుతీసుకుని వెళ్ళిపోయాడుమూర్తి. వెళ్లేముందు సుహాసిని అవతారంతో 'ఇవాళిక్కడే ఉంటానండీ' అని ఇందైరెక్టుగా అనటం లీలగా విన్పించింది మూర్తికి.

రూమ్‌కొచ్చి మంచంమీద కూలబడ్డాడు. అంతా అయోమయంగాఉంది. కణతలు పట్టుకొని ఆలోచించటం మొదలుపెట్టాడు మూర్తి. తన సుభాషిణి, ఈ నర్సింహం భార్య సుహాసిని ఒక్కరే కావటం అంతులేని బాధగానూ, అంతకన్నా ఆశ్చర్యంగానూ ఉంది. అది నిజమని నమ్మటానికి ఇప్పటికీ మనసు అంగీకరించలేదు. కాని కళ్ళముందు సత్యాన్ని కాదనటం ఎలా?

ప్రొద్దున పోస్టులోవచ్చిన కవర్లు గుర్తుకొచ్చాయి. గబగబా ఓపెన్ చేశాడు. ఒకటి తన స్నేహితుడు సుందరంవ్రాశాడు తనపెళ్ళికి తప్పకరమ్మని వెడ్డింగ్ కార్డుకూడాఉంది. రెండోది సుభాషిణి వ్రాసింది మద్రాస్ నుంచి. మళ్ళీ మళ్ళీ చదువుకున్నాడు- "తనారోజు అక్కడికి వస్తున్నట్టు, మూర్తి అక్కడున్నట్టు తెల్సి చూడాలనిపించిందని, సాయంత్రం తప్పకుండా సర్వీతోటలో కలుసుకొమ్మని వ్రాసింది.

మూర్తికి ఇదేం అర్థంకాలేదు. నాలుగింటి కల్లా డ్రస్ చేసుకుని సర్వీ తోటలోకి బయల్దేరాడు, అప్పటికే సుహాసిని అక్కడ తన కోసం ఎదురు చూస్తోంది.

"నీ అసలు పేరేమిటి ." సూటిగా మొదలెట్టాడు మూర్తి మొదటి ప్రశ్నకే విస్తుపోయి - తలవంచుకుని సమాధానం ఇచ్చింది.

"సుహాసిని." అని నిశ్చలంగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ చేయిపుచ్చుకున్నాడు మూర్తి. - "సుభాషిణీ ! నాతో ఎందుకిలా ఆడుకొంటున్నావు ."

"నిన్ను ప్రేమిందాను గనుక ! అయినా ఇది ఆడుకోవటం కాదు, ఆరాధించటం."

"మరి ఆడుకోవటం అంటె ..."

"మా వారిని చూస్తే తెలీటంలా !" కిలకిల నవ్వింది. తెల్లని ఎర్ర్రవరస పూర్వం తనోసారి సుభాషిణి కోసం కొన్న ముత్యాల హారాన్ని గుర్తుకు తెచ్చింది

మరి నాతో అబద్ధం ఎందుకు చెప్పారు ."

"మూర్తి, నన్ను క్షమించు. నాకిదివరకె అయనతో వివాహం అయిపోయింది. కాని నేను ఆయన్ని ప్రేమించలేక పోయాను నిన్ను నా ప్రేమమూర్తిగా ఆరాధించాను. తను ప్రేమించిన స్త్రీకి భర్త ఉన్నాడంటే అతడాస్త్రీని ద్వేషిస్తాడుగాని ప్రేమించలేడు. అందుకే నీకు అబద్ధం చెప్పి అటు కలిసి ఉండలేక, ఇటు వదల్లేక మధ్యలో నలిగిపోయాను." కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి సుహాసినికి - మళ్ళీ అంది.

"ఓసారినిన్నుచూడాలనిపించిందిమూర్తీ మొన్నమధ్య ఓ పిక్చర్‌లో నటించటానికి ఒప్పుకొనె ముందు ఆ స్టోరీ ఓసారి చదివాను. అంతా నా కథలాగానే అనిపించింది, అందుకే హడావిడిగా కాల్‌షీట్లు కాన్సిల్ చేయించుకొని ఇలా నీ దగ్గరికి వచ్చాను- మా కారున్నా రన్నవంకతో"- అన్నట్టు మూర్తి! నీకింకా పెళ్ళికాలేదుగా !"

'నీకెలాతెల్సు"- మూర్తి ఆశ్చర్యంగా అడిగాడు.

"నీ పిరికితనం చెప్తుంది. ఇంతసేపు నీముందు ఇలా నేను నుంచున్నానా ! కనీసం అంటుకోవటానికి సందేహించే నిన్ను చూస్తే తెలీదూ !"-"నాకు ఇప్పుడె పెళ్ళి చేసుకోవటం ఇష్టంలేదు సుభా" ప్రేమించిన స్త్రీకి దూరం అయాను. ప్రేమను పంచలేక మరో స్త్రీని వ్యథకు గురిచెయ్యలేను.

—"ఛ ! దీనికే ఇంత ఇదౌతావేం!నువ్వెప్పుడూ పసి పిల్లాడివే!"—సుహాసిని రుమాల్తో మూర్తి నుదుట చెమట తుడుస్తూ అంది ప్రేమగా. అవేశంగా ఒక్కసారి గట్టిగా గుండెల కదుముకున్నాడు సుహాసినిని' —వదులు మూర్తి! ఇంక ఐహాంగా నీ కక్కనిపించనేమో! మరి మమతలు పెంచుకుని నాతో పీట ముడివేసుకోకు"— కన్నీళ్ళతో అంది సుహాసిని. మూర్తి ఆమెకు దూరంగా జరిగాడు.

— "క్షమిం...చు సు...హా...సి...ని!" మొదటిసారిగా అలా పిలవటం కొత్తగా అనిపించింది."

* * *

ఇప్పటికి దాదాపు అంతా మర్చిపోయాడు మూర్తి. సుహాసినిని కల్సుకొని దాదాపు ఆరు సంవత్సరాలైంది. ఆనాడు ఆమెను వదిలివచ్చిన తనెంతో బాధపడ్డాడు నర్సింహం మాత్రం ఏమీ తెలీని అమాయకుడిలా ఉండేవాడు, ఇప్పుడు తిరుపతిలో ఉన్నట్టు తెల్సింది. అప్పుడప్పుడు లెటర్సు కూడా వ్రాస్తున్నాడు. తనగురించి అంతా చెప్పేవుంటుంది. అన్నింటికి సిద్ధపడిన అబల సుహాసిని. సంవత్సరంనుంచి ఏమైందో తెలీలేదు. అంతకు ముందు పదీ పదిహేను పిక్చర్సులో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఎవరో ప్రొడ్యూసర్ని పెళ్ళాడిందని పుకార్లుకూడా విన్నాడు - కాని నిజమెంతో తెలీదు.

మూర్తికి పెళ్ళయి రెండేళ్ళయింది భార్య సుదర్శిని. సుహాసిని అంతకాకపోయినా అందంగానే ఉంటుంది, ఆవిడ తన అదృష్టంకొద్ది లభించిందని అనుకొంటూంటాడు మూర్తి - ఏదో ఒక సందర్భంలోచూసి సంబంధం కుదుర్చుకుని పెళ్ళాడాడు. అవతారం, నర్సింహంకూడా వచ్చారు పెళ్ళికి. మూర్తి కొడుకుపుడితే స్వామికొండకు వస్తానని మొక్కుకున్నాడు. ఇప్పుడువాడికి 8 మాసాలు. బోసినవ్వులో వాడిమొహం ఇంతైతే మూర్తికి సుహాసిని గుర్తొచ్చేది. రెండ్రోజుల్లో తిరుపతి వస్తున్నానని, కల్సుకోమని లెటర్ వ్రాశాడు నర్సింహానికి.

నర్సింహం మూర్తిని సాదరంగా ఆహ్వానించాడు. పెద్దబంగ్లా గార్డెన్. నర్సింహంతో పాటు ఒకనౌకరూ అంతే ఆఇంట్లో. తనకారులో రెండ్రోజుల్లో అన్నీ చూపించాడు. మూడో రోజు కాళహస్తి వెళ్ళటానికి ప్రోగ్రామ్ వేసుకున్నారు. అన్నీ సర్దుకుని ప్రయాణమయ్యే సమయానికి సుదర్శినికి రావటానికి వీలుపడలేదు. ఇద్దరూ బయల్దేరారు. గుళ్ళూ, మంటపాలూ చూసింతర్వాత చల్లగాఉన్న కొబ్బరి తోటలోకివచ్చి కూర్చున్నారు. ఉన్నట్టుండి నర్సింహం అన్నాడు. "మూర్తీ సుహాసినిమీద నీ అభిప్రాయం ఏమిటి ? ఉలిక్కిపడ్డాడు మూర్తి. "మీకెలా తెల్సు ?" నేలమీద పుల్లతో పిచ్చి గీతలు గీస్తూన్నాడు మూర్తి.

"నాకు అంతా తెలుసు. పూర్తిగా చెప్పింది సుహాసిని. అయినా నాకు ఆమెమీద ఎలాటి దురభిప్రాయంలేదు. ఆమె నన్నర్థం చేసుకోవటానికి ప్రయత్నించక లోకాన్ని అర్థం చేసుకోవటానికే ప్రయత్నించింది. అదే నా బాధ" కళ్ళు నీళ్ళతో

(మిగతా 56 వ పేజీలో)

తాను అనేక పోటీలయందు విజయము సాధించితిని అని సగర్వముగా చెప్పుకొందురు. వీరిశిష్యులు, అభిమానులు 'గురూజీ' అని పిలుచుటగలదు.

క్రిందటిసంవత్సరము మేనెలలో ఒకప్రత్యేక సమావేశమున ఏలూరు ఫుట్‌బాల్ ఎసోసియేషన్ వారు అప్పటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గౌ॥ శ్రీ జె. వి. నరసింగరావు అధ్వర్యమున సుదర్శన రావుగారిని సన్మానించుటయే గాక ఫుట్‌బాల్ ఆటకు వారు చేసిన సేవలను కొనియాడిరి.

డిఫెన్సున లెఫ్ హాఫ్, సెంటర్ హాఫ్ స్థానములందు వారికి వారే సాటి. మంచి స్ప్రింటర్ కూడా. ఈ రోజు యువకులు క్రీడలయందు ఆసక్తి అప్పటిలాగ లేకపోవటకు ఎంతో బాధ వ్యక్తపరిచిరి

★

# గులాబి గుచ్చుకుంది

[64 వ పేజీ తరువాయి]

...రిందాయి. అతనిలో ఇంత ప్రేమ నిండి ఉందని తెలిసి విస్తుపోయాడు మూర్తి. మళ్ళీ నర్సింహం అన్నాడు. "మూర్తీ! సుహాసిని లోకాన్ని జయించాలని ప్రయత్నిస్తూంది. బహుశా గెలుస్తుందేమో"- చిన్నగా నవ్వాడు నర్సింహం. మూర్తికి అర్థం కాలేదు.

గోవిందాశ్రమం దగ్గర కారాపాడు నర్సింహం. జనం ఎక్కువగా ఉన్నారు. రకరకాల మనుషులు. స్వాములవారెవరో వచ్చి ఉంటారనుకున్నాడు మూర్తి. జనం తలోక రీతిగా మాట్లాడుకొంటున్నారు.

"చాలా మహిమగల యోగినిలెండి."

"బహుశా హిమాలయాల్నుంచి వచ్చుంటారా."

"పాపం! అంత వయసుకూడా లేదూ!"

ఇద్దరూ జనాన్ని తప్పించుకుని ముందుకి నడిచారు.

ఆశ్రమం బయటి అరుగుమీద తెల్లని పులిచర్మం పరచి, శ్వేతవస్త్రం ధరించి కొప్పుగా అమర్చిన జుత్తులో జాజిపూవుల దండ మొహం ప్రక్కగా వ్రేలాడుతోంది. పాలరాతి ఒడ వెన్నెల్లా మెరుస్తున్న నుదుటిపై పావలా కాసంత ఎర్రని కుంకుమ ఆమె ముఖాన్ని మరింత ఆకర్షణీయం చేస్తుంది. తామరరేకుల్లాంటి కను రెప్పల్ని సగం మూసి అర్ధ నిమీలిత నేత్రాలతో భక్తుల దృష్టి తనపైనే నిలుపుకొంది యోగిని నర్సింహంతో పాటు మూర్తికూడా ఒక్క క్షణం విభ్రాన్తులయ్యారు.

"అవును సందేహం లేదు నీ సుభాషినే!... నా సుహాసిని!-" నర్సింహం గబగబా పాదాలను స్పృశించి ఆనందంగా కళ్ళకద్దుకున్నాడు. ఆమెను మూర్తి నిర్లిప్తంగా చూస్తున్నాడు. పెదవులు కదిలించటానికి మనస్కరించలేదు యోగిని మెల్లగా కళ్ళు విప్పిచూసింది. ముందున్న మూర్తిని కన్నీళ్ళతో నమస్కరిస్తున్న నర్సింహాన్ని చూసి చిన్నగా తల్లిగారిలా నవ్వింది. "నాయనా" అస్వరం దీనంగా మ్రోగినట్టుంది, "మీ అభిప్రాయాలు తెలుసుకున్నాను. చిల్లర కోర్కెలు నివృత్తి చేసుకొని పెద్ద కోర్కెలను వివేక వైరాగ్యాలతో విడనాడమని స్వామీజీ ఉపదేశం; భగవంతుని దర్శించగోరితే .. కామ క్రోధాలను మనసులో ఉంచుకోరాదు."

"తల్లీ! — నర్సింహానికి కన్నీళ్ళు జల జలా రాలుతున్నాయి.

ఆశ్చర్యపోయాడు మూర్తి.

"గతం నాస్తి. శాంతి పొందటానికి ప్రయత్నించండి యోగిని కళ్ళు మూసుకొంది.

కారువైపు నడుస్తోన్న నర్సింహాన్ని మూర్తి ప్రశ్నించాడు—

"సుహాసిని దేవతకదూ - అవును. దేవతకదూ మరి: తను జీవిత పరమావధిని అందుకోటానికి అందిన వాళ్ళను క్రిందికి త్రోయటం దేవతలకే సాధ్యం."

మూర్తి వ్యంగాన్ని నర్సింహం గుర్తించాడు.

"బాధపడకు మూర్తీ! సుహాసిని నా జీవితంలో కేవలం గులాబిగానే మిగిలిపోయింది. కాని నాకు ఆ గులాబి గుచ్చుకుంది మూర్తీ, సుహాసిని ... గులాబి ..."

కారులో కూలబడ్డాడు బాధగా!

కారు స్టార్టు చేశాడు మూర్తి.

★

# ఆండాలు

[46 వ పేజీ తరువాయి]

వుందే చెల్లీ!

శకు: అక్కయ్యా ఏమిటే ఈమాటలు

శాం: శకుంతలా! నువ్వు లోపలికెళ్ళి మంచి నీళ్ళు తీసుకురా అమ్మా. ఆండాళ్ళు నీకొచ్చిన భయం లేదే. నీకన్నతల్లిని నేనున్నాను. నిన్ను తిరిగి కళ్ళతో చూసేను. నాకంతేచాలు! నువ్వు నా కోసం అయినా ధైర్యంగా వుండాలి. బాధపడకు.

(శకుంతల గ్లాసుతో నీళ్ళు తెస్తుంది)

శాంత: నీళ్ళు తాగమ్మా.

(ఆండాళ్ళకి మంచినీళ్ళు పట్టిస్తుంది.)

ఆం: నాకిప్పుడు చాలా సంతోషంగా వుందమ్మా.

శాం: నాతల్లీ నువ్వు సంతోషంగా వుండటమే నాక్కావల్సింది.

శకు: అక్కయ్యా నువ్వెందుకిలా అయిపోయావ్. నాకు భయమేస్తోంది చెప్పక్కయ్యా!

ఆం: స్వంతబాధ్యతపైన జీవితంలో అడుగు పెట్టాను. రంగారావుని నమ్మి. మీ రెవ్వరి ప్రమేయం లేకుండా వెళ్ళిపోయాను. అయితే దాని వల్ల వచ్చే పరిణామాలని నేనప్పుడు ఆలోచించలేదు. లేచివచ్చిన ఆడదానిపైన ఎవ్వరికీ సానుభూతి వుండదని తెలుసుకొన్నాను. ఆఖరికి సొంత వారు కూడా ఇది హర్షించలేరని తెలుసు. రంగారావు చెప్పిన మాటలువిని అతన్ని నమ్మేను. కానీ వాడు క్లాస్‌వన్ రోగ్. చెల్లీ! అలాంటి నక్కలు ఆడపిల్లల చుట్టూ ఎన్నో వుంటాయి. బి. వేర్ ఆఫ్ డోగ్ జాకాల్స్. ఏ మాత్రం అనుమాన మొచ్చినా ఆ నక్కల్ని నిర్దాక్షిణ్యంగా కాల్చి పారెయ్యాలి.

శాం: ఆ దేవుడు ఎన్నికష్టాలు పెట్టాడే బాబూ! ఆండాళ్ళు వూరుకోమ్మా.

ఆం: చెప్పనీ అమ్మా. ఈ ఆండాళ్ళ కథకి ముగింపు ఇంకెంతో లేదు. వినమ్మా పెళ్ళిచేసుకొంటానన్న మనిషి వాయిదాలు వేస్తూ వచ్చి, ఆఖరికి తనతో నమ్మి వెళ్ళినందుకు నా శీలంపైన నమ్మకం లేదన్నాడు.

శాం: ఆండాళ్ళు (ఏడుస్తుంది)

ఆం: (నవ్వి) రంగారావు నన్ను పెళ్ళిచేసుకోలేదమ్మా.

శకు: అక్కయ్యా (ఏడుస్తుంది)

ఆం: బాగుంది. మీరిద్దరూ ఏడుస్తూంటే నేనేం మాట్లాడేది. ఏడిచేందుకు మరికొంచెం టైం వుందమ్మా.

శాం: ఓరిదేవుడా! నేనుచేసినపాపం ఏమిట్రా బాబూ నాకళ్ళముందే నాతల్లి నేం చేస్తావురా తండ్రీ! అన్నింటికీ నిన్నే నమ్ముకొన్నాను. ఆండాళ్ళు. ఆండాళ్ళు, చిన్నతల్లీ!

ఆం: నన్నుచూస్తే మీకసహ్యం వేయటం లేదమ్మా. భ్రష్టురాలినై యింకెక్కడా చెల్లని దాన్నై తిరిగొచ్చేనమ్మా నీ చేతుల్లో పెంచి పెద్ద చేశావు. నీ చేతుల్లోంచి ఎగిరిపోయినందుకు దేవుడునా రెక్కలు విరగ్గొట్టేడు. చెల్లని దాన్నై తిరిగి గూటు చేరాను. నీ చేతుల్లోనే నా జీవితం కడతేరి పోనీమ్మా -

- అమ్మా నీ వడిలో పడుకోవాలనుంది. పడుకోనా అమ్మా.

శాం: (వడిలో పడుకోబెట్టుకొంటుంది)

ఆం: చిన్నప్పటిలాగే నీ వళ్ళో పడుకొంటే చందమామ గురించి కథలు చెప్పేదానివి. గోగు పూల పాట పాడేదానివి. అమ్మా ఓ పాట పాడరాదూ!

శాం: ఆండాళ్ళు (ఏడుస్తుంది)

ఆం: ఏడవకమ్మా.

నా జీవితం ప్రతి ఆడపిల్లకీ ఒక గుణపాఠం కావాలి. ఆడపిల్ల పరిధి దాటి బయటికి రానంత కాలం దేవ దేవుడే దిగొచ్చినా ఆడదాన్ని తాకలేడు. హద్దుదాటి బయటకొస్తే- అది ఆ రోజే దౌర్భాగ్యాన్ని ప్రోగుచేసుకొంటుంది.

చెల్లీ! ఈ అక్కయ్య కథ చూసైనా, నువ్వు అమ్మమాట విను.

దారితప్పకు చెల్లీ! నువ్వు నడిచేదారి పల్లెల బాట కావాలి. అదే నా కోరిక.

(పిచ్చిగా ఒకసారి తల్లి కళ్ళలోకి, శకుంతల కళ్ళలోకి చూసి)

అమ్మా!

(రెండు చేతుల్తో నమస్కారం చేస్తుంది.)

నే వెళతున్నానమ్మా...

(చేతులు వాలిపోతాయి. లైట్సాఫ్) ★

[ఈ నాటికను ఎవరైనా ప్రదర్శించవచ్చు. కాని ప్రదర్శించే ముందుగా తెలియజేయ ప్రార్థన]

— రచయిత.

Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd by M. Narabhushanam - at Swatantra Art Printers, Vijayawada-4, Editor - M. Chandrasekhara Rao.
Cover page printed at Jupiter Lithos, Vijayawada-7. Regd. No. H. 958.